# ఇందిరప్రభ ప్రజా పర్యవేక్షక కమిటి సమావేశము

## <u>తీర్మానాలు</u>

మార్చి 4వ తేదిన గ్రామీణాభివృద్ధి శాఖ కమీషనరు గారి కార్యాలయములో ఇందిరప్రభ పథకము యొక్క ప్రజా పర్యవేక్షక కమిటి సమావేశమునకు ఈ క్రింద తెలిపిన ఎన్.జి.ఓ లు హాజరైనారు.

| | |
|---|---|
| 1. శ్రీ ఎస్. నర్సింగరావు | కమీషనర్, గ్రామీణాభివృద్ధి శాఖ |
| 2. శ్రీ డి. రాజేశం | జాయింట్ కమీషనర్, గ్రామీణాభివృద్ధి శాఖ |
| 3. డా. ఆర్. లింబాద్రి | సి.డి.ఎస్. |
| 4. శ్రీ జి.డి.యు. ప్రకాశ్ | డి.బి.ఎస్.యు. |
| 5. శ్రీ యం.ఎ. ఫిరోజ్ | వాసన్ |
| 6. శ్రీ యం. దిగంబర్ | ఆంత్రా |
| 7. శ్రీ పెరుమల్ల దేవుడు | డి.బి.ఎఫ్. |
| 8. శ్రీ ఆర్. రవికుమార్ | సి.డబ్ల్యు.ఎస్. |
| 9. శ్రీ కె. వినయ్ కుమార్ | డి.బి.ఎఫ్. |
| 10. శ్రీ సి.హెచ్. రవికుమార్ | వాసన్ |
| 11. శ్రీమతి ఆర్. ఝాన్సిరాణి | ఎ.పి.మాస్. |
| 12. శ్రీ డి.బి.ఎ. సత్యబాబు బోస్ | సి.ఆర్.ఎస్.డి. |

జాయింట్ కమీషనర్ శ్రీ రాజేశం గారు సభ్యులను కమీషనర్ గారికి పరిచయం చేసిన తరువాత, ఒక్కరొక్కరుగా తమ అనుభవాలను వెల్లడించారు.

శ్రీ సత్యబాబు బోస్ (సి.ఆర్.ఎస్.డి.) మాట్లాడుతూ తాము 100 బ్లాకులలో పరిశీలించగా అనుకున్న స్థాయిలో ప్రగతి జరగడం లేదని, నిధులు విడుదల, సి.ఐ.జి.లకు నిధుల బదాలాయింపు సరిగా జరగడం లేదని, వి.ఒ. / సి.ఐ.జి.లకు పథకంపై అవగాహన లేదని, మధ్యవర్తుల ప్రమేయం ఉందని తెలిపారు.

శ్రీ కె. వినయ్ కుమార్(డి.బి.ఎఫ్.) మాట్లాడుతూ చిత్తూరు జిల్లాలో జరిగిన విధంగా మిగిలిన జిల్లాల్లో వ్యక్తిగత సర్వేలు జరుగలేదని, జి.ఒ.66 ప్రకారం ఏ జిల్లాలోను వెలుగు సిబ్బంది సహకరించడం లేదని తెలిపారు. డి.ఆర్.డి.ఎ. ప్రాజెక్టు డైరెక్టర్లు ఈ కార్యక్రమంలో ఏ మాత్రం శ్రద్ధ వహించడం లేదని, పారా వర్కర్ల వేతనాలు కూడ సకాలంలో చెల్లించడం లేదని తెలిపారు.

శ్రీ యం.ఎ. ఫిరోజ్ (వాసన్) మాట్లాడుతూ, తమ పరిశీలన ప్రకారం సగం మంది లబ్దిదారుకు భూమి హద్దులు తెలియవని, మండల స్థాయిలో సర్వేయర్లు అందుబాటులో లేనందున సర్వే పెద్ద సమస్యగా మారిందన్నారు.

గతంలో నిర్ణయించిన విధంగా జిల్లా పర్యవేక్షక కమిటీలను ఏర్పాటు చేయుటకు ప్రతిపాదనలు ప్రభుత్వంనకు పంపామని శ్రీ రాజేశం, జాయింట్ కమీషనర్ తెలిపారు.

కమీషనర్ ఈ క్రింద సూచించిన అంశాలపై చర్య తీసుకుంటామని తెలిపారు.

1. జిల్లా స్థాయి కమిటీల ఏర్పాటుకు ప్రభుత్వం నుండి తగిన ఉత్తరువులు వెంటనే తీసుకోంటాము.

2. చిత్తూరు మాదిరిగా అన్ని జిల్లాలో ప్రతి బ్లాకులో మైక్రో ప్లానులు తయారు చేయుటకు ప్రాజెక్టు డైరెక్టర్, డి.డబ్ల్యు.యం.ఎ. కు తగిన ఆదేశాలు పంపుతాము.

3. రాష్ట్ర స్థాయిలో **SERP** ముఖ్య కార్యనిర్వహణ అధికారి, మరియు జిల్లా స్థాయిలో **IKP** సిబ్బంది ఈ మానిటరింగ్ కమిటీలో సభ్యులుగా ఉండుటకు ప్రభుత్వం ద్వారా ఉత్తరువులు తీసుకోంటాము.

4. లబ్దిదారులకు పథకంపై పూర్తి అవగాహన కల్గునట్లు శిక్షణా కార్యక్రమాలు మరియు ఇతర ఏర్పాట్లపై చర్యలు తీసుకోంటాము.

5. పనులు ముమ్మరంగా జరిగేట్లు తగిన చర్యలు తీసుకోంటాము.

6. బయోడిజిల్ ప్లాంటేషన్ ను లబ్దిదారులు కోరిన మేరకు జరుగేట్లు ప్రాజెక్టు డైరెక్టర్లకు తగిన సూచనలు ఇస్తాము.

ఫెసిలిటేషన్ కాస్ట్ విషయంలో నాబార్డ్ తో చర్చించినప్పటికీ అది పెద్ద సమస్య కాదని, అవసరమైతే ఇతర నిధులైన వినియోగించుకోవచ్చని సూచించారు.

ఈ అంశాలపై వెంటనే చర్య తీసుకునేట్లు ప్రాజెక్టు డైరెక్టర్లకు వెంటనే సూచనలు వెళ్లాయని తెలిపారు.

సం/-

కమీషనర్, గ్రామీణాభివృద్ధి

దీని ప్రతులు

1. ప్రజా పర్యవేక్షక కమిటీ (ఇందిరప్రభ) సభ్యులకు,

2. అందరు ప్రాజెక్టు డైరెక్టర్లకు, డి.డబ్ల్యు.యం.ఎ.